ప్రజాశక్తి

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

'పది' పరీక్షలు ప్రారంభం

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణాలో 98 శాతం, ఎన్‌టిఆర్ జిల్లాలో 99.03 శాతం హాజరు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ (విజయవాడ), కలెక్టరేట్ (కృష్ణా)

పదో తరగతి పరీక్షలు సోమవారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రారంభమయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో తొలి రోజు 99.03 శాతం హాజరు నమోదైంది. 168 పరీక్షా కేంద్రాల్లో 27,711 మంది రెగ్యులర్ విద్యార్థులకు 27,443 మంది విద్యార్థులు హాజరయ్యారు. 268 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పదో తరగతి పరీక్షల్లో భాగంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా 11 కేంద్రాలను పరిశీలించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వి.సుబ్బారావు తెలిపారు. పటమట మున్సిపల్ స్కూల్, ఎంజి రోడ్డు ఫిట్జి స్కూల్‌ను పరిశీలించి ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు పలు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గవర్నర్‌పేట సీవీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతతో పాటు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

కృష్ణాజిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామరావు తెలిపారు. మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, కాంపోజిట్ తెలుగు) పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 21,072 మంది హాజరుకావాల్సి ఉండగా 20,822 మంది హాజరయ్యారన్నారు. 250 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 98 శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యార్థులు 90 మంది హాజరుకావాల్సి ఉండగా 54 మంది హాజరయ్యారని, 36 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

పారదర్శకంగా మైనింగ్ కార్యకలాపాలు

- ఆరోపణలపై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీలు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలు జరిగేలా పటిష్ట పర్యవేక్షణతో నిరంతర అప్రమత్తతతో వ్యవహరిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుక, మట్టి రవాణాకు సంబంధించి వచ్చే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికల సమర్పణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలం కోడూరు గ్రామ కొత్త చెరువుతో పాటు నందిగామ మండలం చిన నందిగామ వద్ద డంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఏపీఎస్‌సీఎస్‌సీ లిమిటెడ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా జగ్గయ్యపేట మండలం కొంగర మల్లయ్యగట్టు వద్ద అక్రమ క్వారీయింగ్ ఆరోపణలపైనా కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిర్దేశ ప్రాంతాల్లో పటిష్ట నిఘాకు కూడా ఈ కమిటీలు పని చేస్తాయని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

రూ.39.77 కోట్లతో బుడమేరు పనులు

మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద నివారణ పనులకు నిధులు రాష్ట్ర మంత్రివర్గం నిధులు కేటాయించింది. వరద నివారణ నిమిత్తం బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు ఎడమ, కుడివైపుల 3.840 కిలో మీటరు నుండి 4.340 కిలో మీటరు వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరణ పనులకు రాష్ట్ర మంత్రి వర్గం రూ.37.97 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా పరమైన ఆమోదం తెలిపింది. సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం వెలగలేరులోని బుడమేరు డైవర్షన్ రెగ్యులేటర్ మరమ్మతులు, పునరుద్ధరణ పనుల ప్రతిపాదనలకు కూడా రూ.1.80 కోట్లకు ఆమోదం తెలిపింది.

నేటి నుంచి ప్రజాప్రతినిధులకు క్రీడలు

- ఐజిఎంసి, దండమూడి స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి
- 13 అంశాల్లో పోటీల్లో పటిష్ట భద్రత

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రాష్ట్ర విభజన తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజా ప్రతినిధుల క్రీడా పోటీలకు విజయవాడ వేదిక కానుంది. పోటీలను నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలను సిద్ధం చేశారు. పోటీల నిర్వహణ శాప్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించనున్నాయి. ఇప్పటికే పోటీల నిర్వహణా కమిటీ సమావేశాలు నిర్వహించి చర్చించాయి. శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు 18 నుండి 20 వ తేదీ వరకు మూడు రోజులు జరిగే పోటీలలో పాల్గొనున్నారు. నగరంలో తొలి సరిగా జరుగనున్న ప్రజా ప్రతినిధుల క్రీడా పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలు హాజరుకాన్నందున పోటీలు జరిగే చోట పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. పోటీలు ప్రధానంగా 13 విభాగాల్లో రెండు చోట్ల జరుగనున్నాయి. నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు క్రికెట్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, టెన్ని కాయిట్, అథ్లెటిక్స్, పోటీలు జరుగుతాయి. దండ మూడి రాజగోపాల్ రావు ఇండోర్ స్టేడియంలో షటిల్ పోటీలు జరుగుతాయి. ప్రజాప్రతినిధుల పోటీలకు సంబంధించి ప్రధాన వేదిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక కార్ పార్కింగ్, తాగునీటి సౌకర్యం, కల్పించారు. పోటీలు వీక్షించేందుకు గ్యాలరీలను ఏర్పాటు చేశారు. క్రీడా పోటీలను మంగళవారం మధ్యాహ్నం శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రారంభించనున్నారు. క్రీడా పోటీలు మాత్రం ఉదయం నుండి జరుగుతాయని శాప్ అధికారులు ప్రకటించారు.

18-3-2025 మంగళవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23
19-03-2025 బుధవారం
సహార్ (ఉదయం) : 4.56

స్టాల్ ఇన్ మాల్స్‌తో ఆర్థిక ప్రయోజనం

నాబార్డ్ జిఎం డా. కెవిఎస్ ప్రసాద్

హస్త కళల స్టాల్‌ను పరిశీలిస్తున్న నాబార్డ్ జిఎం ప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గ్రామీణ హస్త కళాకారులతో తయారు చేయబడిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నాబార్డ్ జనరల్ మేనేజర్ డా.కెవిఎస్ ప్రసాద్ తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పివిపి మాల్లో నిర్వహించిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన, అమ్మకాల ముగింపు కార్యక్రమానికి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై హస్త_కళాకారులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, యువతకు హస్తకళా ఉత్పత్తులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హస్తకళాకారులు అత్యంత కళా నైపుణ్యంతో తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలానే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రదర్శనలు, అమ్మకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. గత మూడు మాసాలుగా పివిపి మాల్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శన ద్వారా రూ.49 లక్షలకు పైగా అమ్మకాలు నిర్వహించడం జరిగిందన్నారు. వినియోగదారుల అభిరుచుల మేరకు చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండల వంటివి ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాల నుండి స్వయం సహాయక బృందాల మహిళలు, నిరుద్యోగ యువత ప్రదర్శనలో పాల్గొనడం జరిగిందన్నారు. నేస్తం సంస్థ సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో గతేడాది విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఎజియం మిలింద్ చౌసాల్కర్, నేస్తం సంస్థ డైరెక్టర్ కె.నందిని, పివిపి పాల్ అసిస్టెంట్ మేనేజర్ రాచేటి అనిల్ కుమార్, నేస్తం సంస్థ ప్రతినిధులు వై.గోపి, డి.వినయ్, యం శ్రీనివాస్, యం.సూర్యబాబు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో అగ్రగామిగా నిలవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు నిబద్ధతతో కషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మి నరసింహం, జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు మొత్తం 133 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 43, పోలీస్ శాఖకు 26 అర్జీలు వచ్చాయి. పురపాలక, పట్టణాభివద్ధి శాఖకు 12, పౌర సరఫరాల శాఖకు 6, డీఆర్‌డీఏకు 6 అర్జీలు రాగా పంచాయతీరాజ్ శాఖకు 5 అర్జీలు అందాయి. ఉపాధి కల్పన, వైద్య ఆరోగ్య శాఖలకు నాలుగు చొప్పున, ఇరిగేషన్, మార్కెటింగ్ శాఖలకు సంబంధించి మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, విభిన్న ప్రతిభావంతులు, గహ నిర్మాణం, ఐసీడీఎస్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు రెండు చొప్పున అర్జీలు రాగా.. వ్యవసాయం, బీసీ కార్పొరేషన్, బీసీ సంక్షేమం, సహకార సొసైటీ, దేవాదాయ, మత్స్య, అటవీ, బ్యాంకింగ్ సేవలు, ఆర్ అండ్ బీ, సాంఘిక సంక్షేమం, సర్వే శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతప్తి చెందేలా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్కరించాలన్నారు. ఎప్పటికప్పుడు లాగిన్‌లో ఉన్న అర్జీలతో పాటు డ్యాష్‌బోర్డులోని స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. డివిజనల్, మండలస్థాయిలోనూ గ్రీవెన్స్‌డేను సమర్థవంతంగా నిర్వహించాలని, అర్జీల పరిష్కారంపై క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని.. ఇందుకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

నీటి శుద్ధతను నిరంతరం పరీక్షించండి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నీటి శుద్ధతని నిరంతరం పరీక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 38 వ డివిజన్ కార్పొరేటర్ రహమతున్నీసాతో కలిసి భవానిపురంలో గల హెడ్ వాటర్ వర్క్స్, చేపల మార్కెట్, హిందూ స్మశాన వాటిక, కుమ్మరిపాలం సానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, అధికారులు నిరంతరం నీటి శుద్ధతను పరీక్షిస్తుండాలని, ప్రజల ఇంటి వద్ద నీటి పరీక్షలు నిరంతరం నిర్వహిస్తుండాలని, త్రాగునీటి సరఫరా చేసే పైపులు డ్రైన్ క్రాసింగ్ లలో లేకుండా సచివాలయం సిబ్బంది, ఏఈలు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, తరచుగా వాటర్ ట్యాంకులు రిజర్వాయర్లను పరిశుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు. భవానిపురంలోని స్వర్గపురిని సందర్శించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కలను నాటి హరితాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కుమ్మరిపాలెం సెంటర్లో ప్రస్తుతం ఉన్న సానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆధునికరించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక ప్రణాళికను తయారు చేసే నివేదికను సమర్పించాలని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, మోపిదేవి

ఆర్.ఓ.సి. నెం. **02/2025** తేది : **15-3-2025**

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామపంచాయతీ పరిధిలో ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పనిచేయుటకు గాను సీల్డు టెండర్లును ది. 19-3-2025వ తేదీ మధ్యాహ్నం 12-30 గం.ల వరకు సదరు పంచాయతీ సెక్రటరీ వారిచేగానీ వారి అధికారం పొందిన మరియొకరిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్స్ ది. 17-3-2025వ తేదీన తీసుకోవలెను. కావున టెండర్లలో పాల్గొనువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను.

వ.నెం.	పనివివరములు	పనికాలము
1.	పారిశుధ్య పనుల నిర్వహణకు 6 వ్యక్తులు (ట్రాక్టర్ డ్రైవర్, స్వీపర్లు)	ది.1-4-2025 నుండి
2.	పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ మరియు చేతిపంపుల నిర్వహణకు -2 వ్యక్తులు	ది.31-3-2026
3.	వీధి దీపముల నిర్వహణకు లైట్ ఒకంటికి చొప్పున	వరకు

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మిగిలిన వివరములు షరతులు ఆఫీసు పనిచేయు వేళల్లో తెలుసుకొనవచ్చును.

సం॥ యం.మల్లేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మోపిదేవి

సం॥ నందిగం మేరిరాణి
సర్పంచ్
గ్రామపంచాయతీ, మోపిదేవి

గ్రామ పంచాయతి కార్యాలయము, వక్కలగడ్డ

ఆర్.ఓ.సి. నెం. **03/2025** చల్లపల్లి మండలం తేది : **17-3-2025**

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, వక్కలగడ్డగ్రామపంచాయతీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ది. 25-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు తగిన విలువలతో హామీపత్రము చెల్లించవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పని వివరము	టెండర్ షెడ్యూలు కాలము	చెల్లించాల్సిన ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు
2.	వీధి దీపముల మెకానిక్-1	-- డిటో--	రూ.1000/-లు
3.	పారిశుధ్య సిబ్బంది 2	--డిటో--	రూ.1000/-లు
4.	చెత్తట్రక్కు ఆటోబండి డ్రైవర్ పోస్టు-1	--డిటో--	రూ.1000/-లు

నోట్ : 1) పంచాయతీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

సం/- శ్రీ తోట శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి,(ఇన్‌ఛార్జి)
గ్రామపంచాయతీ, వక్కలగడ్డ

గ్రామ పంచాయతీ కార్యాలయం - కాచవరం

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కాచవరం గ్రామపంచాయతీకి ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ఈ దిగువ ఉదహరించిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-4-2025 నుండి ది.31-3-2026 వరకు గ్రామపంచాయతీ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే ది. 25-3-2025వ తేదీన ఉదయం 11-00 గం.లకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్ గ్రామపంచాయతీలో జమకట్టి రశీదును దరఖాస్తునకు జమచేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళలందు అడిగి తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	1. ట్యాంక్ ఆపరేటర్ మరియు మోటారు రిపేరు పనులకు గాను 2 వ్యక్తుల సేవలు 2. గ్రామపంచాయతీ పారిశుధ్యపు పనులకు 2 వ్యక్తుల సేవలు 3. వీధి దీపముల నిర్వహణకు 1 వ్యక్తి సేవలు	1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/- రూ.1000/- రూ.1000/-
		మొత్తము	రూ.3000/-

నోట్ : 1) గతంలో ఈ గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

సం॥ శ్రీ దండుబోయిన రాజేంద్రప్రసాద్,
సర్పంచ్,
కాచవరం గ్రామపంచాయతీ

సం॥ కె.మురళీమోహన్
పంచాయతీ కార్యదర్శి
కాచవరం గ్రామపంచాయతీ

గ్రామ పంచాయితీ కార్యాలయము భూషణగుళ్ళ

ఆర్.ఓ.సి.నెం: **/2025** తేది: **.03.2025.**

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, భూషణగుళ్ళ గ్రామ పంచాయితీలో కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ నుదహరించిన పనులు ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు పనిచేయుటకు గాను ది:20.03.2024 వ తేది గురువారము ఉదయం గం.,11.00లకు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డు టెండర్లు స్వికరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.,03.00లకు హాజరైన టెండర్ దారుల సమక్షములో సిల్డు టెండర్లు తెరవబడును. టెండర్ ధరావత్తు లేదా హమిపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోనవచ్చును.

వ.నెం	పని పేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హమిపత్రము
1	రక్షిత మంచినీటి సరపరా పథకము నిర్వహణకు -- 1 (ఒక వ్యక్తి సేవలు)	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు.	రూ.1000/-లు లేదా హమిపత్రము
2	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-లు లేదా హమిపత్రము
3	పారిశుధ్య నిర్వహణ పనులకు (స్వీపర్) -1 (ఒకవ్యక్తి సేవలు)	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-లు లేదా హమిపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం॥ శ్రీ వై.రంగారావు
ప్రత్యేక అధికారి ,
గ్రామ పంచాయితీ, భూషణగుళ్ళ.

సం॥ షేక్ హసన్ షరీఫ్
పంచాయితీకార్యదర్శి,
గ్రామ పంచాయితీ,భూషణగుళ్ళ.

గ్రామపంచాయతీ కార్యాలయం, అనుమంచిపల్లి

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, అనుమంచిపల్లి గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 19-3-2025 మధ్యాహ్నం 3 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.19-3-2025 తేదీ సాయంత్రం 5 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1. 2. 3.	పారిశుధ్య పనులు -3 మంచినీటి సరఫరా-1 వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు 1-4-2025 నుండి 31-3-2026 వరకు 1-4-2025 నుండి 31-3-2026 వరకు	10,000/-
	మొత్తం - 5		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ పానుగంటి లక్ష్మీ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, అనుమంచిపల్లి

సం॥ ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అనుమంచిపల్లి

గ్రామపంచాయితీ కార్యాలయం, గన్నవరం.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.**48/2025,** తేది.**17-03-2025.**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామపంచాయితీకి 2025-26 సం॥రమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకుగాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది.20-3-2025వ తేది గురువారం ఉదయం గం.10-30 ని॥ల నుండి మధ్యాహ్నం గం.2-00లవరకు గన్నవరం గ్రామపంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శిగారిచే గానీ, లేదా వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం. 3-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలును ది. 20-03-2025 ఉదయం గం.10-30 ని॥ల నుండి సాయంత్రం గం.5-00ల వరకు ఈ కార్యాలయము నుండి షెడ్యూలు పొందవలెను. టెండరు షరతులను మరియు మిగిలిన వివరములను ఈ కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	టెండరు ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	రోజువారీ వేతనంపై ప్రజారోగ్య- పారిశుధ్య నిర్వహణ పనులు చేయుటకు 69 మంది	రూ.500/-
2.	రోజువారీ వేతనంపై నీటిసరఫరా నిర్వహణ పనులు చేయుటకు 20 మంది వ్యక్తులు	రూ.500/-
3.	రోజువారీ వేతనంపై వీధి దీపముల రిపేరు నిర్వహణ పనులు చేయుటకు 6 మంది	రూ.500/-

నోట్ :-1. గతములో ఈ గ్రామపంచాయితీనందు పనిచేసిన అనుభవంగలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. సదరు టెండర్లు గ్రామపంచాయితివారి ఆమోదమునకు లోబడి పరిష్కరించబడును.
3. గ్రామపంచాయితీ నిధుల సౌలభ్యాన్ని బట్టి చెల్లింపులు జరుపబడును.

సం// ఎస్. చెన్నకేశవరావు, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, గన్నవరం,

NAME CORRECTION

I BOLLA SHESHAGIRI RAO (old name),S/o. VEERABHADRAYYA R/O H.NO 1-71, Konijerla, Gampala gudem mandal, N T R di. change to my name from **BOLLA SHESHAGIRI RAO** (old name) to **BOLLA SESHAGIRI RAO** (new name) Hence forth I am being called as **BOLLA SESHAGIRI RAO** for all purpose.

CHANGE OF SURNAME

I, AHMED SUMAMAH (old name) S/o. MOHAMMED ANSAR KHATEEB Resident of D.No.32-26-81, Eluru Road, Opp. Union Bank, Machavaram, Vijayawada, NTR District. My Name has been changed to **AHMED SUMAMA KHATEEB S/o. MOHAMMED ANSAR KHATEEB (New name)**.Hereafter my name is known as **AHMED SUMAMA KHATEEB S/o. MOHAMMED ANSAR KHATEEB.**

CHANGE OF NAME

I, **SHAIK YASIN** S/o **DONDA RAMESH KUMAR** (Old Name), Resident of D.No: 11-251, Devuni Cheruvu Road, Tharakarama Nagar, Mylavaram, Mylavaram Mandal, N.T.R. District, 521230, A.P. I have changed my name from **SHAIK YASIN** S/o **DONDA RAMESH KUMAR** (Old Name) to **DONDA SRINIVASARAO** S/o **DONDA RAMESH KUMAR** (New Name). Henceforth I will be called as **DONDA SRINIVASARAO** S/o **DONDA RAMESH KUMAR** (New Name)for all purposes.

CHANGE OF NAME

I, **SAKALABATHULA NAGA JYOTHI** D/o **Sakalabathula Ranga Rao** (Old Name), Resident of D.No: 11-251, Devuni Cheruvu Road, Tharakarama Nagar, Mylavaram, Mylavaram Mandal, N.T.R. District, 521230, A.P. I have changed my name from **SAKALABATHULA NAGA JYOTHI** D/o **Sakalabathula Ranga Rao** (Old Name) to **SHAIK NAZENA** W/o **DONDA SRINIVASARAO** (New Name). Henceforth I will be called as **SHAIK NAZENA** W/o **DONDA SRINIVASARAO** (New Name) for all purposes.

రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సి వుంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ స్పష్టం చేశారు. సోమవారం విశ్వవిద్యాలయ అనుబంధ యూజి, పీజీ, బిఈడి కళాశాలల ప్రిన్సిపాల్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో అడ్మిషన్ల పెంపు కోసం ఆయా కళాశాలల్లో ఆన్లైన్ సెంటర్‌ను ప్రారంభించి అవగాహన పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి పలు మార్పులు తీసుకురాబోతున్నట్లు పేర్కొన్నారు. విద్యా సంస్థలో భద్రతా చర్యలు, ముఖ్యంగా ఫైర్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. కళాశాలల్లో స్టూడెంట్ క్లబ్ ల ఏర్పాటు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు పొందవచ్చున్నారు. రెక్టర్, సిడిసి డీన్ ఆచార్య ఎంవి బసవేస్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, పలు విభాగాధిపతి లు ఆచార్య మారుతి, ఆచార్య దీలిప్, సహా ఆచార్యులు డా. బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ రాంజీ

పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సర్వే ల పేరుతో పంచాయతీ కార్యదర్శులు పై మోపుతున్న పని భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ ని ఆయన ఛాంబర్ లో కలసి విజ్ఞప్తి చేశారు. సుమారు 15 నుండి 20 వరకు సర్వే లు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో కార్య దర్శులందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దీనివల్ల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని తెలిపారు. కాబట్టి ప్రాధాన్యత క్రమంలో సర్వేలు చేసేలే చర్యలు తీసుకోవాలని, అలాగే పని విభజన చేసి సులభతరం చేయాలని దీనివల్ల తమకు కూడా కొంత ఒత్తిడి తగ్గుతుందని కాబట్టి ఆ విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కలక్టర్‌ని కలసిన వారిలో రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సంఘం ప్రచార కార్యదర్శి బి.కోటయ్య, కార్యదర్శులు కె రామ్మోహన్‌రావు, కె నరసింహారావు, మాధవేంద్రరావు, వెంకటరత్నం,రమణ మూర్తి ఉన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి కి చెందిన పేద విద్యార్థికి రావెళ్ల ట్రస్ట్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కిరణ్ మండల పరిధిలోని మేక వారి పాలెం ఆర్కె కన్వెన్షన్ లో జరిగిన సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. విశాఖపట్నం కేజీహెచ్ లో వైద్య సేవలు పొందుతున్న మరో ఇద్దరికి చరో పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. ట్రస్ట్ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, కష్ణమోహన్, పరుచూరి సురేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి

భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి - కలక్టరేట్(కృష్ణా) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద భద్రతాపరమైన చర్యలను జిల్లా ఎస్పీ, ఆర్. గంగాధరరావు ప్రత్యక్షం గా పరిశీలించారు. మచిలీపట్నం నగరంలోని పాండురంగ హై స్కూల్, భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కే.కే.ఆర్ గౌతమ్ స్కూల్ ,నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి, అక్కడ పోలీస్ అధికారులతో మాట్లాడి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు .అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులను నిర్దేశించిన సమయంలోపు కేంద్రాల్లోనికి తనిఖీ చేసి అనుమ తించాలన్నారు. జిఎంస్‌కెలతో విద్యార్థులను తనిఖీ చేయించాలని, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా పరీక్షా కేంద్రం బయట ఎవరిని గుమి కూడకుండా హెచ్చరించి పంపించి వేయాలని సూచించారు. పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించ కూడదని, బహిరంగంగా గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారుల, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్ష ముగిసే అంతవరకు తెరవడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత కోసం స్ట్రాంగ్ రూముల వద్ద పోలీస్ సిబ్బంది , పరీక్షా పత్రాల రవాణా సమయంలో కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, తేలప్రోలు

ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.86/2025 **తేది : 17-03-2025**

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, తేలప్రోలు గ్రామపంచాయతీ యొక్క ఈ దిగువ షెడ్యూలు తాలూకా పనులు నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు ది.21-03-2025 ఉదయం 11 గం.లకు ఏజెన్సీ / కాంట్రాక్టు నుండి కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీలు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు అప్పటి వరకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో సీల్ టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు షెడ్యూలులో ధరావత్ చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. ధరావత్ చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు పంచాయతీ కార్యాలయంలో పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	కాలము	ధరావత్తు
1.	శానిటేషన్ సిబ్బంది	10	01-04-2025	
2.	మంచినీటి సరఫరా నిర్వహణ	6	నుండి	
3.	వీధి దీపముల రిపేరు నిర్వహణ	2	31-03-2026	రూ.10,000/-
4.	ట్రాక్టర్ డ్రైవర్	2	వరకు	
5.	పైపులైన్ ఫిట్టర్	1		
6.	మల్టీపర్పస్ సిబ్బంది	6		
7.	మంచినీటి సరఫరా సామాగ్రి			రూ.1,000/-
8.	గ్రామమందు వివిధ రకములైన పనులకు అవసరమైన జెసిబి సప్లయ్ గంట ఒకటికి			రూ.1,300/-

నోట్ :
1. పంచాయతీ వారిచే తయారు చేయబడిన షెడ్యూల్ షరతులు వగైరా పంచాయతీ కార్యాలయంలో పొందగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును.
3) కార్మికులకు విధిగా ప్రతినెలా పేమెంట్ చేయవలెను.
4) వేజిబోర్డు నిర్ణయించిన వేతనము చెల్లించు పద్ధతిపై టెండరు దాఖలు చేయవలెను మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ. సౌకర్యంలు వర్తింపు చేయవలెను.
5) వేజ్‌బోర్డు నిర్ణయించిన వేతనము చెల్లించు పద్ధతిపై టెండరు దాఖలా చేయవలెను. అట్లు దాఖలు చేయని టెండర్లు తిరస్కరించబడును.
6) ట్రాక్టర్ డ్రైవర్లు టెండరు దారులు హెవీ లైసెన్స్ కలవారై యుండి జిరాక్స్ కాపీ జతపరచవలెను.
7) గ్రామపంచాయతీ సూచించిన ప్రదేశంలో మాత్రమే చెత్త డంపింగ్ చేయవలెను.
9) విధుల నిర్వహణలో ఏ విధమైన ఆలస్యం జరిగిన యెడల ఏ విధమైన నోటీసు ఇవ్వకుండా టెండరు రద్దు పరచవలెను.
10) పారిశుధ్య పనుల నిర్వహణలో 70% పురుషులు, 30% మహిళలు వుండవలెను.
11) గతంలో పనిచేసిన వర్కర్లకి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- ఎన్.రాజేంద్ర వరప్రసాద్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తేలప్రోలు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, తరకటూరు

ఆర్.ఓ.సి.నెం: 1/2025 **తేది: 17.03.2025.**

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, తరకటూరు గ్రామపంచాయతీలో ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది.21-3-2025వ తేదీ మధ్యాహ్నం 12-00 గం.ల నుండి 1-00 గం. వరకు పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరాలు కార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు -2 ఇద్దరు	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-
2	మంచినీటి సరఫరా నిర్వహణ పనులు - 2 ఇద్దరు	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-
3	వీధి దీపముల రిపేరు - 1 (ఒకరు)	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-

నోట్:1. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

సం॥ శ్రీమతి చిన్నం వెంకటరమణమ్మ
సర్పంచ్, గ్రామపంచాయతీ, తరకటూరు
గూడూరు మండలం, కృష్ణాజిల్లా.

సం॥ ఎన్.సాంబశివరావు
పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, తరకటూరు
గూడూరు మండలం, కృష్ణాజిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయం, అలీనఖిపాలెం

పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్ /2025 **తేది : 4-3-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, అలీనఖిపాలెం గ్రామపంచాయతీ నందు 2025-26వ సం॥నకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖల ఒక్కరి (1) సేవలను టెండరు పద్ధతిపై వినియోగించుకొనుటకు గాను ది. 20-3-2025 తేదీ అనగా గురువారం ఉదయం 10-30 గం.ల నుండి 12-00 గం.ల వరకు అలీనఖిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీలువేసిన టెండర్లను స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్	ది:01.04.2025 నుండి ది:31.03.2026 వరకు	రూ.1000/-

గమనిక : 1) టెండరులో పాల్గొనేవారికి పని గురించి గతంలో అనుభవం కలిగి వుండవలెను.
2) గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి వేతనములు చెల్లించబడును.

సం/- శ్రీ ఎం.సాంబశివరావు
పంచాయతీ కార్యదర్శి,
అలీనఖిపాలెం గ్రామపంచాయతీ.

OFFICE OF THE RECOVERY OFFICER-II

DEBTS RECOVERY TRIBUNAL

(MINISTRY OF Finance, Government of India)

Ground &1st Floor, 31-31-21,Narayana Bhavanam,Sai Baba Street,Daba Gardens, Visakhapatnam-530020

सत्यमेव जयते

O.A 888/2024

Summons under sub-section (4) of section 19 of the act, read with sub-rule *(2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :
Union Bank of India, Ring Road Branch, Vijayawada ---Applicant Bank
and
Shaik Gouse Basha and another --- Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1) Shaik Gouse Basha (Borrower) S/o. Shaik Dastagiri, D.No.32-46, Bommala Colony, Khilla Road, Kondapalli, NTR Dist-521128.
2) Shaik Sana Sultana (Co-Borrower) W/o. Shaik Gouse Basha D.No.32-46, Bommala Colony, Khilla Road, Kondapalli, NTR Dist-521128.

Whereas **OA/888/2024** Waslisted before Honorable Presking Offucer/ Registrar on 14-04-2025.

WHEREAS this Honourable Tribunal is pleased to issue summons/Notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 26,54,187.59 Ps (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

1. to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application,
3. you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment if the properties;
4. you shall not transfer by way of sale, lease or otherwise, expect in the orfinary course of his business any of the assets over which security intrest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
5. you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before presiding Officer/Registrar on 14-04-2025 at 10:30 AM failing the application shall be heard and decided in your absence.

(Given under my hand and seal of this Tribunal on this date :15-02-2025)

Signature of the officer Authoruzed to issue summons

ASSISTANT REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL
VISAKHAPATNAM

స్వయం ఉపాధితో కుటుంబాలు అభివృద్ధి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రతిఒక్కరూ స్వయం ఉపాధిలో భాగస్వాములు కావడం ద్వారా కుటుంబాల అభివద్ధి చేసుకోవచ్చని కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి సుధారాణి సూచించారు. సోమవారం పంచాయతీ పరిధిలోని బంధలాయి చెరువు గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారి ఆధ్వర్యంలో మహిళలకు చాపలు రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై జాతీయ మధ్య అభివద్ధి మండలి హైదరాబాద్ వారి సహకారంతో గ్రామంలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధారాణి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తయారు చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు నేర్చుకుని మహిళలు స్వయం ఉపాధి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్య శాస్త్రవేత్త జె యశ్వంత్ కుమార్, గహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ కష్ణవేణి, కె వి కే శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి పాల్గొన్నారు.

త్వరలో బుడమేరు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని చేదుర్తిపాడు గ్రామంలో బుడమేరు మూడో రిచ్ పెండింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. అధికారులు పిక్ మార్కింగ్ చేశారు. బుడమేరు పరివాహ ప్రాంతంలో ఉన్న సాగు రైతులు పాత అలైన్మెంట్ పద్ధతిలో పనులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పాత అలైన్మెంట్ పద్ధతిలో పనులు చేస్తే రైతులకు నష్టం తగ్గుతుందని అన్నారు. బుడమేరు ప్రాంతంలో సాగు చేస్తున్నటువంటి పేద రైతులకు ప్రభుత్వం ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించాలన్నారు. చేరుత్తిపాడు మాజీ సర్పంచ్ బొల్లం కష్ణారావు, సర్పంచ్ బొల్లం వేణుగోపాలరావు, సిపిఎం నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, పుట్టి నాగేశ్వరరావు, మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది వల్లభనేనికి ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంకు చెందిన వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని)ని జాతీయ స్థాయి ఎక్స్‌లెన్స్ అవార్డు వరించింది. ప్రముఖ సినీ నటులు సుమన్, బానుచందర్ చేతుల మీదుగా ఈ నెల 16న విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని)కు ఎక్స్‌లెన్స్ అవార్డును అందజేశారు. గతంలో మేమున్నాం అంటూ కొందరు స్నేహితులతో కలిసి ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించిన వల్లభనేని నాగపవన్ కుమార్ నానిగా అందరికీ సుపరిచతమే. వృత్తిపరంగా న్యాయవాదిగా, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదుల పరిరక్షణ కమిటీ సభ్యులుగా ఉన్నారు. సోనూ సూద్ లాంటి దాతల సహకారంతో అవసరాలలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించారు. వల్లభనేని నాగ పవన్ కుమార్ (నాని)కి సిటిజెన్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో కలిసి ఈ అవార్డును అందజేశారు. ప్రముఖ న్యాయవాది, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రొటెక్షన్ కమిటీ కమిటీ సభ్యులు పరగటి రవీంద్రబాబు, సయ్యద్ మస్తాన్ వలి, ప్రముఖ న్యాయవాది మల్లెపు నరేష్, ఎపి సిసి మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్ మన్నం రాజశేఖర్, కారంపూడి పౌండేషన్ చైర్మన్ కారంపూడి విజయ్ పాల్ అభినందనలు తెలిపారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దోనేపూడి శంకర్, తదితరులు

ఇళ్ల స్థలాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రభుత్వం ప్రకటించిన ఇళ్ల స్థలాలు, ఇళ్లివ్వాలని కోరుతూ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నియోజకవర్గ, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ మనోహరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా ఎప్పుడు నిలబడుతూ, పోరాడుతూనే ఉంటుందన్నారు. ఇనాం భూముల్లో ఉన్న వారికి పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. పట్టణంలో 2 సెంట్లు భూమి, గ్రామాల్లో 3 సెంట్లు భూమి ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్హులతో కలిసికి అధికారులకు అర్జీలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనుబోయిన శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం, ఎఐటియుసినాయకులు ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, వత్సవాయి మండల సిపిఐ కార్యదర్శి జానీ పాల్గొన్నారు.

తెలంగాణకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : కృష్ణానది నుంచి టిప్పర్ల ద్వారా తెలంగాణకు తరలిస్తున్న ఉచిత ఇసుక టిప్పర్లను తిరువూరు పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం జగదల్పూర్ జాతీయరహదారిపై వాహనాల తనిఖీ చేస్తుండగా రెండు టిప్పర్లలో ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. తిరువూరు చిరునామాతో ఉచిత ఇసుక బుక్ చేసి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించి టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆదివారం కూడా ఇదే తరహాలో తెలంగాణకు వెళ్తున్న రెండు టిప్పర్లను కూడా స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.

యాత్రల్లో సిపిఎం నేతల దృష్టికి పలు ప్రజా సమస్యలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : సొంత ఇళ్లు నిర్మించుకోలేక, మరోవైపు ఇళ్ల అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ప్రజా చైతన్య యాత్ర బృందం దృష్టికి తమ సమస్య తీసుకొచ్చారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో భాగంగా విస్సన్నపేటలో బృందం పర్యటించింది. గత ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలను పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులతో స్థానికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారులకు గృహాలు నిర్మించివ్వాలని కోరుతున్నామన్నారు. కనీస మౌలికవసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని బృందం దృష్టికి తీసుకొచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వీరులపాడు : మండల కేంద్రమైన వీరులపాడులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సోమవారం సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి చాట్ల రవి తదితరులు పరిశీలించారు. ఈసందర్భంగా కోట కళ్యాణ్ మాట్లాడుతూ హైస్కూల్‌కు అనుసంధానంగా నిర్మించిన సంక్షేమ హాస్టల్‌కు పదేళ్ల క్రితం పక్కా భవనాన్ని నిర్మించారని, కానీ ప్రహరీ మాత్రం నిర్మించలేదని తెలిపారు. సుమారు 50 సెంట్ల స్థలంలో ఉన్న హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ లేకపోతే విద్యార్థులకు రక్షణ ఉండదని గతంలో అధికారులు దృష్టికి తేగా, నిధులు మంజూరయ్యాయని చెబుతున్నారు తప్ప ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈహాస్టల్లో మూడు నుండి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు సుమారు 100 మంది వరకు ఉన్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకుడు నండ్రు తిరుపతరావు, అద్దంకి స్వామి, రవీంద్ర పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల పెద్దమ్మ తల్లి బజార్‌లో డ్రైనేజీ కాలువ లేకపోవడం వల్ల ఇళ్లల్లోని డ్రైనేజీ నీరు సీసీ రోడ్డు పక్కనే నిల్వ ఉంటుందని, దీనితో దోమలు నిల్వ ఉన్న నీటిలో వృద్ధి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు సైడ్ డ్రైనేజీ కాలువ నిర్మించేలా చూడాలని సిపిఎం నాయకుల వద్ద గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ బిల్లులు విపరీతంగా వస్తున్నాయని, అదనపులోడు పేరుతో విద్యుత్ బిల్లులు వేలాది రూపాయలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ దంతాల వెంకటేశ్వర్లు జె.వెంకటరావు స్థానిక మహిళలు చల్ల సైదమ్మ, చౌకాల వీర కుమారి, పల్లెబోయిన భద్రమ్మ, చౌకాల వెంకటేశ్వర్లు, గడ్డం తిరుపతిరావు, ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులోని సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులను కలిసిన కళ్యాణ్, తదితరులు

విస్సన్నపేటలో స్థలాలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం, స్థానికులు

జగ్గయ్యపేటలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని సిపిఎం బృందానికి చూపుతున్న స్థానిక మహిళలు

పారిశుధ్య నిర్వహణలో

పెనుగంచిప్రోలుకు ప్రథమస్థానం

ప్రజాశక్తి - వత్సవాయి : పారిశుధ్య నిర్వహణలో పెనుగంచిప్రోలు మేయర్ గ్రామ పంచాయతీకి ప్రథమ స్థానం దక్కిందని గ్రామ సర్పంచి వేల్పుల పద్మ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ సర్వేలో పెనుగంచిప్రోలుకు పారిశుధ్యం నిర్మూలించడంలో ప్రథమ స్థానం దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యదర్శి గొర్రెపాటి శ్యాంకుమార్‌కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీరాజ్ కమిషనరేట్ నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో ప్రథమ స్థానం రావటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామంలో రోడ్ల వెంట చెత్త కుప్పలు, పెంట దెబ్బలు, లేకుండా తగు చర్యలు చేపట్టారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో మొక్కల పెంపకాన్ని కూడా చేపట్టారు. నాటి రాకెమ్ కంపెనీ (నేటి కోహెన్స్) వారి సహకారంతో ట్రీ గార్డులను అందించారని తెలిపారు. వేలాది మొక్కలను తమ సొంత ఖర్చుతో పెనుగంచిప్రోలు గ్రామంలో నాటించి ట్యాంకర్ల ద్వారా నిత్యం నీరు పెడుతూ మొక్కలను పెంచామని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ, తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరిస్తూ, ఉదయం ఆరు గంటలకే ఆరు వాహనాలలో చెత్త సేకరణ చేస్తూ మైకు ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. జిల్లాలోనే చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రాన్ని (డంపింగ్ యార్డ్) సుందర నందనవనంగా మార్చామన్నారు. కలెక్టర్ లక్ష్మీ శ సైతం ఈ చెత్త నుండి సంపద తీసే కేంద్రాన్ని, ఇక్కడ చెత్త నుండి వర్మి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని, చెత్తను సేకరించి 'నాడాప్' పిట్స్‌లో నింపే విధానాన్ని అభినందించారు. జిల్లాకే ఈ సంపద కేంద్రం ఆదర్శనీయమని అధికారులను, సర్పంచిని కలెక్టర్ అభినందించారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద వేల్పుల గ్రామ సర్పంచ్ పద్మకుమారి, కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ టిడిపి నాయకులు షేక్ నాగుల్ మీరా ఇంటిలో ఆ:దివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోదరుడు శ్రీరాం చినబాబు పాల్గొన్నారు.

కాల గమనం ట్రైలర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో కాలగమనం చిత్రం ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామీణ నేపథ్యంలో తీసిన చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని హీరో రాజా హీరోయిన్ లావణ్య రామారావు కోరారు. బందర్ రోడ్‌లోని బాలోత్సవ్ భవన్‌లో దర్శక, నిర్మాత బుర్రి సుధాకర్ నిర్మించిన కాలగమనం సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం అభిమానుల సమక్షంలో కోలాహలంగా సాగింది. తొలుత సినిమాకు సంబంధించిన ఒక పాటను ఆవిష్కరించగా ఆ పాటకు హీరో రాజా, హీరోయిన్ లావణ్య జంటగా కలిసి స్టెప్పులు వేసి అందర్నీ అలరించారు. అనంతరం ట్రైలర్‌ను అతిరథుల సమక్షంలో ఆవిష్కరించారు. ట్రైలర్ చాలా బాగుందని గ్రామీణ నేపథ్యంలో తీసిన ఈ సినిమా అందర్నీ ఆకట్టుకుంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హీరో రాజా హీరోయిన్ లావణ్య మాట్లాడుతూ కాలగమనం చిత్రాన్ని కుటుంబ సమేతంగా ప్రేక్షకులు వీక్షించవచ్చని తెలిపారు. ఏ విధమైన అసభ్యసన్నివేశాలు గానీ, అసభ్య పదజాలం ఈ చిత్రంలో లేవని చెప్పారు. దర్శకుడు బుర్రి సుధాకర్ ఈ చిత్రంలో బడ్జెట్‌కు ఏమాత్రం వెనకంజ వేయకుండా నూతన నటీనటులతోనే చక్కని చిత్రాన్ని తీయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం దర్శకుడు బుర్రి సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో తీసిన బలగం చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రేక్షకులందరికీ తెలుసని అదే రీతిలో కాలగమనం చిత్రాన్ని కూడా నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ చిత్రం నిర్మించడానికి తనకు ఎంతోమంది సహకారం అందించారని వారికి తానెప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ చిత్రంలో ప్రేమ కామెడీ యాక్షన్ సన్నివేశాలున్నాయని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించవచ్చని చెప్పారు. వచ్చే నెలలో కాలగమనం చిత్రాన్ని థియేటర్‌లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కాగా జబర్దస్త్ టీమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. తమదైన పంచ్ డైలాగులతో అందర్నీ అల్లరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఫిలిం ఛాంబర్ మాజీ అధ్యక్షులు మధు మోహన్‌వేగ జువెలరీ అధినేత వనమా సుధాకర్, కాపా శ్రీనివాసరావు విచ్చేసి సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

కాలనీలో రోడ్లు లేక ఇబ్బందులు

● సుదూర ప్రాంతం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం ● సిపిఎం బృందానికి సమస్యల వెల్లువ

చల్లపల్లి మండలంలో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం చల్లపల్లి మండలంలోని కొత్త మాజేరు పంచాయితీ శివారు పచ్చర్లంక, జగనన్న కాలనీ, చంద్రన్న కాలనీ, పాతమాజేరు పర్యటించి స్థానికుల నుండి సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. చంద్రన్న, జగనన్న కాలనీలలో రోడ్లు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్ నమ్మి నట్టేట మునిగామని, ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ అందించే నగదు కాక అదనంగా రూ.1, 35, 000 కాంట్రాక్టర్కు అప్పు చెప్పినట్లు లబ్ధిదారులు తెలిపారు. కానీ ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉంచడం వల్ల అప్పులు చేసి సొంతంగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీపై ఆధారపడి జీవించే తాము ఇంటి నిర్మాణం కొరకు చేసిన రుణాలు తీర్చలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇచ్చారం వ్యక్తం చేశారు. చంద్రన్న కాలనీ ఏర్పడి దశాబ్ద కాలం కావస్తున్న అంతర్గత రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు నేటి వరకు రక్షిత మంచినీళ్ల ట్యాంకి సరఫరా అవుతున్న నీళ్ల తాగడానికి పనికి రావట్లేదని, దూర ప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 24 గంటలు మంచోళ్ళ సరఫరా చేయాలని పాలకులను డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, గ్రామ శాఖ కార్యదర్శి వేముల నాగేశ్వరరావు స్థానికులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పొణుకుమాడు గ్రామంలో సిపిఎం ప్రజా చేతన్య యాత్ర సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు రకాల సమస్యలు యాత్ర దష్టికి తీసుకుని వచ్చారు. గ్రామంలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని, వారికి భూ యజమాని అనుమతి లేకుండా గుర్తింపు కార్డు

గన్నవరం మండలంలో పర్యటిస్తున్న సిపిఎం బృందం

రావడం లేదని దాని ఫలితంగా ప్రభుత్వం నుంచి ఏ విధమైన సదుపాయాలు అందడం లేదని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పనులు కొనసాగడం లేదని తద్వారా పనులు లేక కాళీగా ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజ్ లేక పోవడంతో మురుగునీరుతో రోగాలు వస్తున్నా యని యాత్ర దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మరడాని లక్ష్మణరావు, అలుగు రాజారావు, మండలి గంగాధరరావు, అంబల నాగరాజు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : సోమవారం రాత్రి సూరంపల్లి గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకునుటకు సిపిఎం బృందం గ్రామంలో పర్యటించి గ్రామంలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసింది. గ్రామంలో డ్రైనేజీ, మంచినీళ్ల తదితర సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు కైలే ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, పులపాక రమేష్, ఆర్ఎంపీ డాక్టర్ కొండల రావు, శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడ రూరల్ మండల సిఐటియు మండల కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం గూడవల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు కనీస వేతనాల కోసం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సమాన పనికి సమాన వేతనం అని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అలాగే రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికెపాడు, నిడమానూరు పంచాయితీల్లో గత సంవత్సరంలో 13000 రూపాయలు కార్మికులకు ఇచ్చారని తెలిపారు. అయితే గూడవల్లి పంచాయతీ కార్మికులకు మాత్రం 8,250 మాత్రమే ఇచ్చినట్లు చెప్పారు. కనీసం ఈ మార్చి నెల నుండి అయినా గూడవల్లి గ్రామపంచాయతీ కార్మికులకు రూ. 13,000 రూపాయలు ఇవ్వాలని కోరారు.

ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలు వద్ద స్వచ్ఛ కలెక్టరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ప్రారంభించారు. తమ సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుండి అర్జీలు పట్టుకొని మీకోసం కార్యక్రమానికి వచ్చే ప్రజలకు వేసవి తాపం నుండి కాసింత ఉపశమనం కలిగించే విధంగా స్వచ్ఛ కలెక్టరేట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో ఆంజనేయ ప్రసాద్, డిఆర్ఓ సిసి వెంకటేశ్వరరావు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మూల్పూరి శ్రీనివాసు మాతమూర్తి వెంకటేశ్వరమ్మ ఆదివారం రాత్రి మరణించగా ఆమె నేత్రాలను దానం చేశారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ నేత్రములను వై.వి ప్రసాద్ కంటి హాస్పిటల్ వారికి సోమవారం ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలను అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురా లు నిమ్మగడ్డ శశికళ తెలిపారు.

చిక్కవరం రోడ్డుపై ప్రయాణం నరకం

ప్రజాశక్తి-గన్నవరం : భారీ లోడు లారీల దెబ్బకు తారు రోడ్డు ధ్వంసం అయింది. అడుగడుగో గొయ్యి పడింది. ప్రయాణి కులకు ప్రాణ సంకటనగా మారింది. బీబీ గూడెం మిల్లు దగ్గర నుంచి చిక్క వరం వరకు రోడ్డు వున్న తారు రోడ్డు పరిస్థితి ఇది. ఈ రోడ్డులో కోళ్ల ఫారాలు, కంపెనీలు ఉండడంతో భారీ లోడుతో లారీలు వెళుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గత కొన్నేల్లుగా ఈ రోడ్డును బాగు చేయాలని స్థానిక రైతులు ప్రజాప్రతినిధులను, అధికారులను కోరినా పట్టించుకున్న పరిస్థితి లేదని సిపిఎం నాయకులు నల్లూరి ధర్మారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రోడ్లకు రిపేర్లు చేస్తున్నట్లుగా ఆర్భాటంగా ప్రకటించిందని, ఈ రోడ్డు గురించి పట్టించుకోవడంలేదని సిపిఎం కార్యదర్శి శ్రీమన్నారాయణ విమర్శించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి ఉయ్యూరు : ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వైద్యఖర్చులకు సహాయం చేస్తూ ప్రభు త్వం పేదలకు కొండంత అండగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజే ంద్రప్రసాద్ అన్నారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం కొరకు ధరఖాస్తు చేసుకున్న 21 మందికి మంజూరైన రూ.19.60 లక్షల చెక్కులు సోమవారం లబ్ధిదారులకు రాజేంద్రప్రసాద్ అందచేశారు. పార్టీ నాయకులు జంపన వీర శ్రీ ని వాస్, అబ్బతుల్ల, రాజులపాటి ఫణి, సాయి, ప్రసాద్, నరసింహారావు, తేజ తదిత రులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్య మిత్రాల ఆందోళన

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది 17 సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ఎదుట నిరసించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు. వి. నాగరాజు మాట్లాడుతూ ఫీల్డ్ సిబ్బంది అందర్నీ ప్రభుత్వ పరిధిలో ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో వెయిటేజ్ కల్పించాలని ,డాక్టర్ ఎన్టీఆర్ సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆరోగ్య మిత్రాలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు యాజమాని సంతకం తొలగించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కౌలు రైతులకు యజమాని సంతకం నిబంధన తొలగించేలా ఈ అసెంబ్లీ సమావే శాల్లోనే చట్టం చేయాలని గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల,అంగలూరు గ్రామాల్లో సచివాలయాల వద్ద అధికారులకు కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 33 లక్షల కౌలు రైతులు పంటలు పండిస్తుంటే పాలకులు చోద్యం చూస్తూ దొంగాట ఆడుతున్నారని విమర్శించారు. సిపిఎం గుడ్లవల్లేరు బాధ్యులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమస్యపై కౌలు రైతులందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మెమోరాండంలో మినుము రూ.9200 రేటు బోనస్ కలిపి ఇచ్చి కొనుగోలు చేయాలని, ధాన్యం 30 శాతంఇంకా మిగిలిన దానిని కొనాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అంగలూరు నాయకులు చిలుముల కృష్ణ, కొడాలి నాని, పి.జాన్సన్, చంద్రాల నాయకులు మదిరి నాగరాజు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలని దీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ శివారులో ఉన్న రిలయన్స్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి నిరసన దీక్షలు చేపట్టారు. కంపెనీ మూసి వేస్తున్నట్లుగా యాజమాన్యం ప్రకటించడంతో కార్మికులు న్యాయం కోసం రోడ్డు ఎక్కారు. కార్మికులకు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించకుండా కంపెనీ మూసి వేయడం సరికాదని, పిఎఫ్ సెటిల్మెంట్ కూడా చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కంపెనీని నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ఒక కంపెనీ మూసివేసే ముందు అందులో పని చేస్తున్న కార్మికులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. కానీ రిలయన్స్ యాజమాన్యం దానిని

పట్టించుకోకుండా ఏకపక్షంగా కంపెనీ మూసివేస్తామని, కార్మికులు బయటకు వెళ్లిపోవాలని చెప్పడం సరికాద న్నారు. ముఖ్యంగా కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్ సెటిల్మెంట్ కూడా చేయాల్సి ఉందన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిఐటియు నాయకులు కళ్ళం రాంబాబు, స్వరూప రాణి, నాగరాజు, రంగారెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పమిడిముక్కల : 12వ పి.ఆర్.సిన వెంటనే ప్రకటించాలని పమిడిముక్కల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండ్లపల్లి యోబు అన్నారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరు చంద్రపాల్, వై.దుర్గారావు, బొల్లా వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమ వారం బంటిమిల్లి ఎమ్మార్వో కాగిత పూర్ణచంద్రరావుకు

పమిడిముక్కల మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వినతిపత్రం అందించారు. అలాగే రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని, నగదు రహిత వైద్యం పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండిక గంగజాలరావు, పద్మానందరావు, వెంకయ్య, వెంకన్న, బోస్ గంటయ్య పాల్గొన్నారు.

మండే ఎండలకు ఇక్కట్లు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండే ఎండలకి బాలబాలికలు వాడిపోతున్నారు. ఒంటి పూట బడులు నిర్వహిస్తూ... ప్రభుత్వం పాఠశాలలకు మధ్యాహ్నం నుంచి సెలవులు ఇచ్చింది. కానీ ఆ స్కూల్ వదిలే సమయం నిట్ట మధ్యాహ్నం కావటంతో నడి నెత్తికి ఎండలు వచ్చి మండుతున్నాయి. ఎండలకు తమను తాము కాపాడుకునేందుకు టవల్స్ను కప్పుకొని మోయలేని స్కూల్ బ్యాగులతో ఇంటి ముఖం పడుతున్నారు.

తలమీద కండువాలు కప్పుకొని వెళ్తున్న విద్యార్థులు

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - మైలవరం : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తెలుగు యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం ఎదురుగా చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుదూరప్రాంతాల నుంచి వివిధ పనులపై మైలవరం వస్తుంటారని, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా బాటసారులు, పాదచారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ బి.కాలనీ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్‌ను మైలవరం ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. కూటమి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు పసుపు, కుంకుమ

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ళలో భాగంగా అనిగండ్లపాడు గ్రామం నుండి పుట్టింటి పసుపు, కుంకుమ బండ్లు పెనుగంచిప్రోలు బయలుదేరి వెళ్ళు సమయంలో స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బండిని ప్రారంభించారు. పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలికారు. శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య , శ్రీరాం కష్ణ పవన్ తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామస్వామి దేవాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని లింగాల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ అనుమతి సమేత శ్రీ కోదండరామ దేవాలయంలో ఐదో వార్షికోత్సవ కార్యక్ర మాలు నిర్వహించారు. సీత రామాశాంతి కళ్యాణం సోమ వారం వేద పండితులతో కళ్యాణం నిర్వహించారు. లింగాల నరసింహారావు ఆధ్వర్యంలో సీతారాముల ఊరేగింపుగా నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా పాటలతో కోలాటాలు వేశారు.

గురుకుల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షుడు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. మండల కేంద్రమైన, వత్సవాయిలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో రూ.1,70 లక్షలు విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్‌ను టెరొవా కంపెనీ వారి ఆర్థిక సహకారంతో, రూ.60వేల విలువైన వాటర్ ప్లాంట్ షెడ్‌ను పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెరోవా కంపెనీ ప్రతినిధులు, టెరోవా కంపెనీ స్థానిక ప్రతినిధి ఏలూరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు వెంకట రాజారావు

మహిళల రక్షణే ప్రథమ కర్తవ్యం

మైలవరం డివిజన్ ఎసిపి ప్రసాదరావు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం డివిజన్ పరిధిలో మహిళల రక్షణ కోసం 7 శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఏసిపి వై.ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు, విసన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటుచేసిన శక్తి టీములకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీములు మఫ్టీలో తమ విధులు నిర్వహిస్తూ మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. కళాశాలలు, పార్కులు, బస్టాండ్లు, ముఖ్య కూడలిలో నిఘా ఉంచి మహిళలపై జరిగే వేధింపులను అరికడతారన్నారు. మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో సహాయంగా నిలిచేందుకు శక్తి యాప్‌ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు ఎస్‌ఒఎస్ కాల్ ద్వారా సహాయాన్ని పొందొచ్చన్నారు. శక్తి టీములు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తగిన చర్యలు

మైలవరం పోలీస్ స్టేషన్ వద్ద శక్తి యాప్ గురించి తెలియజేస్తున్న ఎసిపి ప్రసాదరావు

తీసుకుంటారన్నారు. ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల సమాచారం అందించటం, అక్రమ కార్యకలాపాల నివేదిక, భద్రతతో కూడిన ప్రయాణ సమాచారం, అత్యవసర కాల్స్, పోలీస్ అధికారుల వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. తక్షణ స్పందన, శక్తి యాప్, డయల్ 112/181/1098/1930 చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, కె.సుధాకర్, రెడ్డిగూడెం, ఏ కొండూరు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

మైలవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ పెన్షనర్లకు 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఐఆర్ ప్రకటన చేయాలని, పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని విశ్రాంత ఉగ్యోగులు తహశీల్దార్ అబ్దుల్ దరియకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెన్షనర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్‌లను వెంటనే చెల్లించాలని, వయోవృద్ధులైన పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని, పెన్షనర్స్‌కు 70,75 సంవత్సరాలకు తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్లను తిరిగి పునరుద్ధరించాలని, మెజారిటీ హాస్పిటల్స్‌లో ఇహెచ్‌ఎస్ కార్డ్స్‌ మీద వైద్యం చేయటం లేదని, 11వ పిఆర్‌సి ఆరియర్స్, డిఆర్ అరియర్స్‌ను ఒకేసారి లేదా వాయిదాల పద్ధతిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాలగిరి వెంకటేశ్వర రెడ్డి, తాడేపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : పెన్షనర్ల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణకు నందిగామ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని డిఎలు విడుదల చేయాలని ఇంతకుముందు ప్రకటించిన డిఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, అన్ని ఆసుపత్రుల్లో ఇహెచ్‌ఎస్ కార్డులపై ఉచిత వైద్యం అందజేయాలని అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ కూడా పూర్వం లాగా 10శాతం 15శాతంగా పునరుద్ధరించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సమస్యలతో కూడిన వినతిపత్రం గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్ మాట్లాడుతూ కంచికచర్ల గ్రామపంచాయతీలో అనేక సంవత్సరాలుగా కార్మికులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని, ఒక పక్కన నిత్యావసర వస్తువుల ధరలు, మరో పక్కన విద్యా, వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు పెరగడంతో ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు ఏ మాత్రం సరిపోక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.10వేలు చెల్లించి, చెప్పులు, యూనిఫారం, కొబ్బరి నూనె అందజేయాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు మంజరు చేయాలన్నారు

పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్, తదితరులు

పురుష, మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, .హైకోర్టు తీర్పు ప్రకారం టెండర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు కంచికచర్ల మండల కార్యదర్శి బి.భూషణం, సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయమ్మను దర్శించుకున్న సందర్శకులు

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయమ్మ తల్లి తిరునాళ్ళు ఈ నెల 14 నుంచి జరుగుతున్న సందర్భంగా సోమవారం పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం ముందు ఆలయ అధికారులు, ఆలయ ధర్మకర్త టెంట్లు వేసి యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టారు. దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చి దర్శించుకున్నారు. ఎండ తీవ్రత వల్ల కొంతమంది యాత్రికులు గుడి చుట్టూ ప్రదర్శన కోసం

కాళ్లు కాలుతుండటంతో చీరలు పరిచి వాటిమీద నడుస్తున్న మహిళలు

బోనాలు చెల్లించడం కోసం తిరుగుతుండగా కాళ్లు కాలడంతో చీరలు పరిచి వాటిపై నడిపించారు.

పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు కఠోర దీక్ష చేపట్టి ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి నిర్ణయించటం పట్ల కంచికచర్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం వాసవి యువసేన అధ్యక్షులు జూలూరి విశ్వనాథం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరలా వచ్చే జయంతి నాటికి పొట్టి శ్రీరాములు విగ్రహం నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దొడ్డా రామ్మోహన్‌రావు, కపలవాయి సుబ్బారావు, నరసింహారావు, దొడ్డా మహేష్ తదితర ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభించిన ఎస్ఐ సత్యనారాయణ

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఎస్ఐ కెవిజివి. సత్యనారాయణ పేర్కొన్నారు. తిరువూరు, బోసుబొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని సోమవారం ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారన్నారు. దాతల సహకారంతో ప్రతి సంవత్సరం వేసవిలో పాదచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఎస్ఐ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగాల మురళీకృష్ణ, నాళ్ళ సురేంద్ర, కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు, దోసపాటి రవికుమార్, గుడిమెట్ల రాము, నంబూరు అశోక్, దూపకుంట రామకృష్ణ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 22వ వార్డు మిట్టగూడేనికి చెందిన దాసు శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం విజయవాడ స్వర హాస్పిటల్‌లో చేరారు. మెరుగైన వైద్యానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు ద్వారా ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా సిఎం సహాయ నిధి నుండి రూ.60వేలు మంజూరయ్యాయి. సంబంధిత ఎల్‌ఒసి పత్రాన్ని ఎంఎల్‌ఎ చేతుల మీదుగా బాధితునికి సోమవారం అందజేశారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఆకాష్

ప్రతిఒక్కరికీ వ్యాయామం అవసరం

ప్రజాశక్తి - గుడివాడ : వ్యాయామం అనేది లావుగా ఉన్నారా సన్నగా ఉన్నారా అనే నియమం లేదని ప్రతిఒక్కరూ చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ పల్లెం ఆకాష్ అన్నారు. సోమవారం స్థానిక ఆంజనేయ ఫంక్షన్‌హాల్‌లో బిహెచ్ఎంపిఏ ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు అధ్యక్షతన గుండె కవాటాల ప్రథమ చికిత్సపై పెద్దేశ్వర హెల్త్ కేర్ సెంటర్ సిఈవో పల్లెం ఆకాష్ ఆర్ఎంపి వైద్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలమాన పరిస్థితులు మనిషి జీవన గమనంలో వేగం వల్ల గుండె అలసటకు లోనవుతుందన్నారు. ఈ క్రమంలో తీసుకునే ఆహారం ఒక కారణం అయితే తగిన వ్యాయామం లేకపోవడం మరో కారణం అన్నారు. నడక, సైక్లింగ్, వ్యాయామాలతో పాటు తక్కువ నూనెలతో కూడిన ఆహారం గుండె పదిలానికి ఆస్కారమన్నారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నండూరి ఉమాశంకర్, బిహెచ్ఎంపిఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, ఉమ్మడి కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోలా సింహాచలం, మేడూరి రమేష్ బాబు, ఆర్ఎంపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు నాగిపోగు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'మీకోసం'లో 145 అర్జీలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర రావు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి లతో కలిసి మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మీకోసం అర్జీల పరిష్కారంపై సమీక్షిస్తూ జిల్లాలో మొత్తం 19,378 అర్జీలు రాగా అందులో ఇప్పటివరకు ఇంకా 2,397 అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొత్తం 145 అర్జీలు వచ్చాయని కలక్టరేట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డి ఆర్ డి ఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, రహదారులు భవనాలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు లోకేష్, నటరాజు, వ్యవసాయ అధికారి మనోహర్, డిఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, డి పి ఓ అరుణ, అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా చేయాలి : కృత్తి వెన్ను గ్రామాల ప్రజలు

కృత్తివెన్ను మండలం కష్ణాపురం, లక్ష్మీపురం పల్లెపాలెం గ్రామాలకు చెందిన రెడ్డి అప్పన్న, పోనాల గంగాభవాని, బర్రె రాంబాబు మాట్లాడుతూ తమ ప్రాంతంలో మంచినీటికి ఇబ్బందిగా ఉందని, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీలు అందజేశారు.

విద్యతో ఉన్నతస్థితికి చేరొచ్చు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థులు స్వీయ ప్రతిభ ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆనగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. అవనిగడ్డలోని ఎంపీ టవర్స్ సాహితీ సదనంలో ఎన్ పి సి ఐ ఎల్ డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎక్స్ చీఫ్ ఇంజనీర్ మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్(న్యూక్లియర్) మానేపల్లి కోటయ్య, రాధిక దంపతుల ఆధ్వర్యంలో సోమవారం నాగాయలంక అవనిగడ్డ, కోడూరు మండలాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్య ద్వారానే పురోగమించడం సాధ్యమవుతుందని గుర్తించి విద్యార్థుల్లో నైపుణ్యం పెంచాలని ఆకాంక్షతో అక్షర ఫౌండేషన్ నిర్వాహకులు ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పేదరికం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన ఎంతోమంది మహెూన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎన్ శివ శంకర్ రావు, టిఎంఎస్ రామదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

వెటర్నరీ విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి-గన్నవరం : వెటర్నరీ విద్యార్థులకు గౌరవ వేతనం రూ.7,000 నుంచి 25,000 వేలుకు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. గన్నవరం విమానాశ్రయం ఎదుటన ఉన్న వెటర్నరీ కళాశాల నుంచి గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం అక్కడ మానవహారం చేసి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 రోజులు పైగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థి నాయకుడు భార్గవ్ మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కౌలు రైతులకు రక్షణ చట్టం చేయాలని వినతి

ప్రజాశక్తి చల్లపల్లి. (మొవ్వ) : ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో కౌలు రైతులకు రక్షణ చట్టం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలని, మినుము రైతులకు గిట్టుబాటు ధర 9000 రూపాయలు ఉండేలా మినుములు కొనుగోలు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మొవ్వ మండల పరిధిలోని అవురుపూడి పంచాయతీ కార్యదర్శి కే జగదీష్‌కు, నిడుమోలు సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ పూర్ణయ్యకు, కాజా సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ సముదీప్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు గుండా బత్తుల రమేష్, కిలారపు కనక దుర్గారావు, ఏనుగ వెంకటేశ్వరరావు (కొండ), వంగూరి రమేష్, నవీన్ కుమార్, కొలుసు వెంకటప్పయ్య, మేడిశెట్టి వీరాంజనేయులు, శ్రీనివాసరావు, మేడిశెట్టి ప్రసాద్ . కౌలు రైతు నాయకులు ఉప్పలపు వెంకటాద్రి పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఆత్కూరు సగర కులస్థులకు శ్మశానం లేదని, గతంలో ముస్లిం లు స్థలం కేటాయించిన విధంగానే సగరలకు కూడా స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు పలువరు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కర్నాటి వీరరాఘవులు, తల్లి బోయిన నాగరాజు, ఏడుకొండలు, నాగూరుతో పాటు వీరికి మద్దతుగా సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు తదితరులు ఫాల్గొన్నారు.

శ్రీ వీరమ్మ తల్లి పునఃప్రతిష్ట సంబరాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వీరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి పునః ప్రతిష్ట మహెూత్సవ సంబరాలు సోమవారం అంబరాన్నంటాయి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం మాజీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ నాయకులు చావా నాగేశ్వరరావు, చావా కిశోర్, పామర్తి రామ్మోహన్, రవిశంకర్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. వారిని ఆలయ కమిటీ వారు దుశ్శాలువాలతో సన్మానించారు. శిఖర ప్రతిష్టతో పాటు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య నిర్వాహకుడు మండా రాంబాబు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు జెట్టి శ్రీరాం, చావా నాగేశ్వరరావు, కూసం హనుమప్రసాద్(బుజ్జి) పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : పనిఒత్తిడి తగ్గించాలని కోరుతూ కంకిపాడు మండలం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో పి. అనుషను కలసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా పి.ఆర్.వన్ యాప్‌లో శానిటేషన్, తాగునీటి సరఫరా పనులు నమోదు చేయడం,స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో గ్రామ పంచాయతీ ఆదాయం నమోదు చేయడం, సచివాలయం సిబ్బంది చేత 8 రకాలు సర్వే చేయించడం, ఇంటి పన్నులు వసూళ్ల కొరకు టార్గెట్ విధించడం, అధికారుల టెలికాన్ఫరెన్స్, గూగుల్ మీట్స్, సమావేశాలు,సెలవు దినాల్లో పనులు చేయడం ఇలా ఉదయం నుండి సాయంత్రం వరకు టార్గెట్ విధించడం వలన తీవ్ర ఒత్తడికి గురై అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని పేర్కొన్నారు.

పంట కాల్వవలకు షట్టర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లోని 11 పంట కాలువలకు నూతన షట్టర్ల ఏర్పాటు పనులను సోమవారం మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామ సమీపంలో ప్రారంభించారు. స్టేట్ డిజాస్టర్ ఫండ్ రూ 26.20 లక్షలతో ప్రారంభమైన ఈ పనులను అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రేపల్లె వెంకటేశ్వరరావుల పర్యవేక్షణలో ఇరిగేషన్ అధికారులు ప్రారంభించారు. సౌత్ ఛానల్ పరిధిలోని1,3,4,6,7 నెంబర్ల పంట కాలువలు, సెంట్రల్ ఛానల్ పరిధిలోని1,1ఏ పంట కాలువలు, మందపాకల పరిధిలోని 2,3 నెంబర్ల పంట కాలవలు, బాలస్వామి ఛానల్ బాలస్వామి రెగ్యులేటర్లకు నూతన షట్టర్లు ఏర్పాటు పనులు నిర్వహించారు. కాగా ఈ పనులను ఇరిగేషన్ శాఖ డీఈఈ ఉల్లిగడ్డ వెంకటేశ్వరరావు ఏఈఈ పొన్నూరు రవితేజ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు.

పి4 సర్వే పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లోని రామనపూడి సచివాలయంలో రికార డ్డలను గుడివాడ డివిజనల్ అభివృద్ధి అధికారిణి సుజాత సోమవారం తనిఖీ చేశారు. అనంతరం పేదరిక నిర్మూలన ఫీడ్ బ్యాక్ సర్వే(పి4 సర్వే) పై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బివై విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనూల, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎల్‌పివో సుజాత

పెండింగ్ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల భవనాల మరమ్మతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఆయన గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఐసిడిఎస్, సిపిఓ, గనులు, జిల్లా పంచాయతీ తదితర శాఖల అధికారులతో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు(సిఎస్ఆర్), ఎంపీ లాడ్స్, జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్, జడ్పీ నిధులతో చేపట్టిన పలు రకాల అభివద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల భవనాలకు స్లాబ్స్, ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు అందుబాటులో గల నిధులతో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజన్, డిపిఓ జే అరుణ, ఐసిడిఎస్ నోడల్ అధికారి భానుమతి, గనులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : .ఉయ్యూరులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఏజీ అంర్ఎస్ఎస్ జూనియర్ కళాశాల, ఫ్లోరాస్కూల్, రవీంద్రభారతి స్కూల్, శ్రీచైతన్యస్కూల్, కాటూరు జి ల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఆకునూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 7 పరీ క్షా కేంద్రాల్లో కేటాయించిన 1364 మంది విద్యార్థులకుగాను 1346 మంది పరీక్షకు హాజరైనట్టు డీవైఈవో పద్మారాణి తెలిపారు.

పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన ఆర్డీవో : ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో హేలా షారో న్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంవద్ద బందోబస్తు, మౌళిక సదు పాయాలు, వైద్యశిబిరం పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న ప్రతి గదిని తనిఖీచేసి, కాపీయింగ్, మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంట్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ సురేశ్ కుమార్ ఆర్డీవో వెంట ఉన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని నాలుగు సెంటర్లలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం నాలుగు సెంటర్లలో 559 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా అందులో నలుగు విద్యార్థులు గైరాజరవ్వగా 5 55 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ శంకర్రావు తెలిపారు. ఎస్సై కే శ్రీనివాసరావు పరీక్షా సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు **ప్రజాశక్తి - గుడివాడ :** మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా 15 సెంటర్లు 2880మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 2865 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరయ్యారని గుడివాడ మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలిపారు. మండలంలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** చల్లపల్లి మండలంలో నాలుగు కేంద్రాలలో పరీక్షలు రాశారు. చల్లపల్లి విజయ కాన్వెంట్, చల్లపల్లి రాజా పాఠశాల, ఏబి సెంటర్లు, కొత్త మాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా నాలుగు పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్, ప్రైవేట్ (కంపార్ట్మెంట్) విద్యార్థులు పరీక్షలకు సంబంధించి 783 మంది రాయాల్సి ఉండగా 780 మంది హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి పరిసే వెంకటేశ్వరరావు పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించారు.

ఈనాం భూముల సమస్యలను పరిష్కరించాలి

మండలిలో మొండితోక అరుణ్ కుమార్

ప్రజాశక్తి - నందిగామ : ఈనాం భూములపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోని నిషిద్ధ జాబితాలో నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అభ్యర్థించారు. సోమవారం శాసనమండలిలో మాట్లాడుతూ గతంలో జమీందారులు దేవాలయాలకు, దేవాలయాలకు సేవలందించే వారికి జీవనోపాధి కోసం పూర్వం సాగుభూములను ఇనాం (విరాళం)గా ఇచ్చేవారు. జమీందారీ వ్యవస్థ రద్దయ్యాక 1956లో నాటి ప్రభుత్వం ఇనాం చట్టాన్ని తీసుకొచ్చి.. రైత్వారీ పట్టాలను అందజేసింది. 1956 నుండి 2013 వరకు ఇనాం భూములపై క్రయవిక్రయాలు - లావాదేవీలు జరిగేవి. 2013 ఉమ్మడి ఏపీలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం "ఈనాం ల్యాండ్ అబాలిషన్" యాక్ట్ ను తీసుకొచ్చి.. ఇనాం భూములను "22 ఏ- సీ" చేర్చి నిషిద్ధ జాబితాలో చేర్చారన్నారు. అప్పటికే 7 - 8 సార్లు రిజిస్ట్రేషన్‌లు జరిగినప్పటికీ నిషిద్ధ జాబితాలో చేర్చడంతో క్రయవిక్రయాలకు వీల్లేక భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవసరాలకు కనీసం తాకట్టు పెట్టుకుందామన్న వీల్లేదన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం ఇనాం భూములపై ఆర్డినెన్స్ తీసుకొచ్చినప్పటికీ... ఈ చట్ట సవరణ అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్నప్పటికీ... రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఇనాం భూములను నిషిద్ధ జాబితాలో నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ బాలకృష్ణ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 11 అర్జీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. మొత్తం 11 అర్జీలు స్వీకరించారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ 5, సర్వే డిపార్ట్మెంట్ -2, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ -2, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్-1, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ -1 వచ్చాయి. సదరు అర్జీలను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 2 వార్డులో సోమవారం రోడ్డు నిర్మాణాలను నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణ కుమారి పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్లను, డ్రైనేజీల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఫణి శ్రీనివాస్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కృష్ణ కుమారి, తదితరులు

నెంబర్ చూసుకుంటున్న విద్యార్థులు (మైలవరం)

పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు (తిరువూరు)

గంపలగూడెంలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పదో తరగతి పరీక్షల మొదటి రోజైన సోమవారం తెలుగు పరీక్షకు 1598 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం 8 సెంటర్లలో పరీక్ష రాశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలపాడులో 250 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుపల్లి నుంచి 116 మంది, కొండపల్లిలోని డిఎవి పబ్లిక్ స్కూల్‌లో 240 మంది, కొండపల్లి బాలురు ఉన్నత పాఠశాలలో 144 మంది, గుంటుపల్లిలోని డాన్ బాస్కోలో 240 మంది, సెయింట్ ఆన్స్‌లో 240 మంది, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 168 మంది, సెయింట్ జేవియర్ పాఠశాలలో 200 మంది పదో తరగతి విద్యార్థులు హాజరైనట్లు ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. **మైలవరం :** సోమవారం నుండి జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మైలవరం మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. కొంతమంది ఆలయాలకు వెళ్లి పూజలు చేయగా మరికొందరు గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చి వారి పిల్లలను సాగనంపారు. మొత్తం 1068 విద్యార్థులకు గానూ 21 మంది ఆబ్సెంట్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి బాలు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు. పోలీసులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. **గంపలగూడెం :** సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షలకు 16 మంది గైర్హాజరైనట్లు గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. సెంటర్ల వారీగా, తెలిపిన వివరాల ప్రకారం సిద్ధార్థ విద్యాలయం ఊటుకూరు 148 మందికి గానూ 145, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊటుకూరు 135కు గానూ 134, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంపలగూడెం 170కి 165, శ్రీ సరస్వతి విద్యాలయం తోటమూల 194కి 191, గీతాంజలి ఇఎం స్కూల్ తోటమూల 140కి 136 మంది హాజరైనట్లు నరసింహారావు వివరించారు. **తిరువూరు :** తిరువూరులో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆరు రెగ్యులర్ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 926 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా, 915 మంది హాజరయ్యారు. 11 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు జరిగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికోన్నత పాఠశాల, శ్రీచైతన్య, నారాయణ, శ్రీనిధి, భాష్యం పాఠశాలల వద్ద ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు కల్పించారు. **జి.కొండూరు :** సోమవారం నుండి జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జి.కొండూరు మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల ప్రధాన కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలతో పాటు స్థానిక ప్రైవేటు పాఠశాలలైన వివేకానంద, ఆక్స్‌ఫర్డ్ స్కూళ్లలో, వెలగలేరులో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థిని విద్యార్థులు చేరుకున్నారు. మండలం మొత్తంలో 654 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 648 మంది హాజరయ్యారు. ఆరుగురు గైర్హాజరయినట్లు మండల విద్యాధికారి వీరాస్వామి తెలిపారు. **వత్సవాయి :** మండల కేంద్రమైన వత్సవాయిలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎ సెంటర్‌లో 217 మందికి ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు, బి సెంటర్‌లో 181 మందికి నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్‌లు కరుణాకర్, నక్క బాబూరావు తెలిపారు.

హ్యుండాయ్ మోబిస్‌లో 74 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు (స్వయంప్రతిపత్తి) చెందిన 74 మంది విద్యార్థులు కియా కంపెనీకి కీలకమైన భాగాలు, సేవలను అందించే ముఖ్యమైన సప్లయర్ హ్యుండాయ్ మోబిస్‌లో ఉద్యోగవకాశాలను పొందారు. ఎంపికైన అభ్యర్థులకు వసతితోపాటు రూ.2.20 లక్షల వార్షిక వేతన ప్యాకేజీని కంపెనీ ప్రకటించింది. వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్ శ్రీనివాస్ సమక్షంలో కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందించారు. హ్యుండాయ్ మోబిస్ సంస్థ వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను సోమవారం నిర్వహించింది. సుమారు 120 మంది విద్యార్థులు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్‌లు, ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన వారికి ప్రతినిధులు జన్నారాయణ, విజయ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణరెడ్డి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఎంపికైన 74 మంది అభ్యర్థుల్లో 60 మంది డిప్లొమా హోల్డర్లు కాగా, 14 మంది ఇంజినీరింగ్‌కు చెందిన వారన్నారు. విద్యార్థులు వారి గ్రాడ్యుయేషన్, డిప్లొమా కోర్సు పూర్తయ్యేలోగా ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి తమ సంస్థ కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.వడ్డికాసులు, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కిషోర్ రెడ్డి, ఇతర ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - గంపలగూడెం : పని ఒత్తిడి తగ్గించాలని గంపలగూడెం మండలం పంచాయతీ కార్యదర్శులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపిడిఒ టివిఎస్ నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. పనిచేయాల్సిన సమయం 8 గంటలు కాగా, అది 14 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని వివరించారు. ఎప్పుడు ఏ సర్వే చెబుతారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నట్లు ఆ వినతిలో చెప్పారు. సమయపాలన లేని ఈ పరిస్థితులను ప్రభుత్వం గమనించి, పని సమయాన్ని తగ్గించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలి

ఎపి జెఎసి నేతల డిమాండ్ - పిఆర్‌సి ఛైర్మన్‌ను వెంటనే నియమించాలి - పెండింగ్‌లో ఉన్న డిఎలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నూతన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల అంశాలపై దష్టి సారించకపోవడం బాధాకరమని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఎపి జెఎసి) కార్యవర్గ సమావేశం విజయవాడ గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జిఒ హోంలో సోమవారం జరిగింది. గత ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని చెప్పారు. ఇప్పటివరకు సామరస్య పూర్వకంగా తమ ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చామని తెలిపారు. కానీ ప్రభుత్వ కార్యాచరణ ఏమాత్రం సరిగాలేదన్నారు. ప్రభుత్వ వ్యవహార శైలి ఇలాగే ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లలో అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించడం తప్పితే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు కలగలేదన్నారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర జెఎసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ 2023 జూలై నుండి వేతన సవరణ ప్రారంభం కావాల్సి ఉండగా, గత ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించిందని, అయితే ఆ కమిటీ ఛైర్మన్ గత ఏడాది రాజీనామా చేసినా, వేతన సవరణ గడువు ముగిసి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకు పిఆర్‌సి కమిటీ ఛైర్మన్‌ను నియమించకపోవడం శోచనీయమన్నారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం కూడా డిఎ మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో కో ఛైర్మన్లు ఎం.రఘునాథ్ రెడ్డి (ఎస్టీయు), జి హదయ రాజు (ఏపిటిఎఫ్ 1938), డి. చంద్రశేఖర్ (ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్), వై.శ్రీనివాసరావు (ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్), ఎన్.చంద్రశేఖర్ (ఆల్ ఏపీ గవర్నమెంట్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్), సిహెచ్.మంజుల (ఏపీటీఎఫ్ 257), జేఏసీ సెక్రటేరియట్ వైస్ ఛైర్మన్లు పివి.సాయికుమార్ (ఏపీ అగ్రికల్చరల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్), వి.రాకేష్ మధుకర్ బాబు (ఏపీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్), కె.రామారావు (ఏపీ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విభాగం ఉద్యోగుల అసోసియేషన్), శోభన్ బాబు (ఏపీ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్), ఎస్.రాధమ్మ (ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్), సిహెచ్.శ్రీనివాసరావు (ఏపీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అసోసియేషన్), అసిస్టెంట్ సెక్రటరీ జనరల్స్ ఆర్ఎస్ హరనాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.